ఈదురుగాలులతో భారీ వర్షం

నేలకూలిన చెట్లు, రేకులు ఇండ్లు, మామిడి పండ్లు

అలియాబాద్-లక్ష్మాపూర్ రోడ్డుపై పడిన భారీ చెట్టు

శామీర్‌పేట, ఏప్రిల్ 19 : ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం ఉమ్మడి శామీర్‌పేట మండలాన్ని కుదిపేసింది. శనివారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో రోడ్లపై చెట్లు విరిగి పడగా, మామిడి పంట నేల రాలింది. మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో రేకుల, పెంకుటిండ్లు స్వలంగా ధ్వంసమైయ్యాయి. దీంతో ప్రజలు, రైతులు ఆర్థికంగా నష్టం వాటిల్లిందని వాపోయారు. సురేందర్‌రెడ్డికి చెందిన మామిడితోటలో మామిడి పంట నేలరాలడంతో రైతు భారీ నష్టం ఏర్పడింది. కొంతమేరకు వరి పైరు నేలకు ఒరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఈ నెల 20 నుంచి మే 3 వరకు 163 సెక్షన్

సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్‌స్కూల్ పరీక్షల నేపథ్యంలో ఈనెల 20 నుంచి మే 3వరకు సైబరాబాద్ పరిధిలోని పలు చోట్ల బిఎన్ఎస్ఎస్ 163(144సెక్షన్)సెక్షన్‌ను అమలు చేస్తూ సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు జారీచేశారు. ఆంక్షల నేపథ్యంలో 5 లేదా అంతకంటే ఎక్కువ మంది గుమ్మిగూడటం, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించడం, ధర్నాలు, రాస్తారోకోలు వంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం వంటివి నిషేధమని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల దూరం వరకు ఈ అమలులో ఉంటాయని, అంతేకాకుండా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్లలోపు ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్ సెంటర్లను సైతం మూసివేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 20 ఉదయం 6గంటల నుంచి మే 3 ఉదయం 6గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

PRAGATI MAHAVIDYALAYA DEGREE & PG COLLEGE

Hanuman Tekdi, Kandaswamy Lane, Koti, Hyderabad-500 095, Ph: 040-24753768

(Managed by : Shri Gujarati Pragati Samaj) Affiliated to Osmania University

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS IN B.Com., B.Sc., & B.B.A.,

1. **COMMERCE :** M.Com., with First Division
2. **MANAGEMENT :** (B.B.A.,) M.B.A., with First Division
3. **COMPUTER SCIENCE :** M.Sc., (Computer Science) with First Division
4. **PHYSICAL EDUCATION :** M.P.Ed., with First Division
5. **SANSKRIT :** M.A., (Sanskrit) with First Division
6. **MATHEMATICS :** M.Sc., (Mathematics) with First Division

Eligibility as per O.U. norms, NET, SLET qualified is preferable. Resume to be sent to the College email ID: info@pragatimahavidyalaya.in. The last date for receiving Applications is **30th April, 2025.**

Sd/- GOPAL O. PATEL, Correspondent.

రౌడీ షీటర్ హత్య కుట్ర భగ్నం

ఐదుగురు అరెస్ట్, రెండు రివాల్వర్లు కారు,ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం

డీసీపీ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

మెహిదీపట్నం ఏప్రిల్ 19 : వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలు, పాత కక్షలతో ఓ రౌడీ షీటర్ ను హత్య చేయాలని పన్నిన పన్నాగాన్నిలంగర్ హౌస్ పోలీసులు టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి భగ్నం చేశారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి రెండు రివాల్వర్లు, ఓ క్వాలిస్ కారు, ఆరు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం మెహదీపట్నంలోని దక్షిణ పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు, గోల్కొండ ఎసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్లు రఘుకుమార్, బాలస్వామిలతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నార్సింగి రౌడీ షీటర్ మహమ్మద్ అష్రాఫ్ అలియాస్ అశు, అతడి సోదరుడు ఇబ్రహీంతో కలిసి లంగర్ హౌస్, నానల్ నగర్ ఖాదర్ బాగ్, మెహిదీపట్నంకు చెందిన సయ్యద్ అఫ్రోజ్(37), మహమ్మద్‌షా అవైస్ (29), మహమ్మద్ అర్బాజ్ ఖాన్,(22), సయ్యద్ ఫిర్దోస్ (34)లు భూ దందాలు చేస్తున్నారు.వీరి మధ్య ఆర్థిక లావాదేవీలలో తేడాలు వచ్చాయి. 2020 జూన్ లో లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ అషు గోల్కొండ రౌడీ షీటర్ మొహ్మద్ పైల్వాన్ , అతడి మిత్రుడు అబ్బును దారుణంగా హత్య చేశాడు. అబ్బు సోదరుడు సయ్యద్ ఇంతియాజ్ అలీ(45) కూడా అఫ్రోజ్‌తో కలిసి అషును హత్యచేయడానికి కుట్రపన్నాడు. వీరందరూ కలిసి జాబేర్, జమీల్ అలియాస్ జమ్మూల వద్ద రెండు దేశి పిస్తోల్లను కొన్నారు. రౌడీ షీటర్ అషును చంపడానికి పథకం పన్నినట్లు లంగర్ హౌస్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆదేశాలతో లంగర్ హౌస్ దక్షిణ పశ్చిమ మండలం టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రఘు కుమార్, బాలస్వామిలు ఈ ముఠాను పట్టుకున్నారు. వీరికి పిస్తోల్లు అమ్మిన జాబీర్, జమీల్‌లు పరారీలో ఉన్నారు. కేసు దర్యాప్తులో ఉంది. హత్యకుట్రను భగ్నంచేసిన పోలీసులను అదనపు డీసీపీలు ఇక్బాల్ సిద్ధికి, శ్రీనివాసరావులు అభినందించారు.

అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా

సిటీబ్యూరో/మాదాపూర్ ఏప్రిల్19(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో శనివారం హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. శేరిలింగంపల్లి మున్సిపాలిటి పరిధిలోని కొండాపూర్ హఫీజ్‌పేట సర్వే నెంబర్ 79లోని మొత్తం 39.2 ఎకరాలు ఉండగా ఇప్పటికే సగానికి పైగా నిర్మాణాలు జరిగాయి. ఈ సర్వే నెంబర్ ప్రభుత్వభూమి, నిషేధిత జాబితాగా రెవెన్యూ రికార్డుల్లో నమోదైందని హైడ్రా అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్థలంగా ఉన్నచోట ఆఫీసు కార్యాలయంతోపాటు పలు షెడ్డులు ఏర్పాటు చేసి వివిధ సంస్థలకు అద్దెకు ఇచ్చినట్లుగా తాము గుర్తించామని, ఈ మేరకు తమకు వచ్చిన ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ కోర్టు ఆదేశాలను కాదంటూ నిర్మాణాలు చేపట్టినందుకు వాటిని తొలగించామని వారు పేర్కొన్నారు. ప్రహారీతో పాటు లోపల చేపట్టిన నిర్మాణాలు తొలగించి ప్రభుత్వభూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశామని హైడ్రా తెలిపింది. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటి ఇంజాపూర్‌లోని శ్రీరంగాపురం కాలనీలోరహదారులపై అడ్డంగా కట్టిన ప్రహారీని హైడ్రా శనివారం తొలగించింది. ఈ లేఔట్‌లోని కొన్ని ప్లాట్లను కబ్జా చేయడమే కాకుండా రహదారిపై ప్రహారీ నిర్మించారంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి ప్రహారీని కూల్చేసింది.

నగరంలో ఆబ్కారీ దాడులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): నగరంలో ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2.301 కిలోల గంజాయితో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే... నగరానికి చెందిన మహ్మద్ బిన్ బషీర్ విజయనగర్ కాలనీలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు చేసి నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి గంజాయి, ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును గోల్కొండ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసుతో సంబంధం ఉన్న మహమూద్ జావేద్, హమీద్‌లపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో కేసులో...కుత్బుల్లాపూర్‌లో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఆబ్కారీ పోలీసులు దాడులు జరిపి 1.010కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.

నల్లా కనెక్షన్..కేసు నమోదు

సిటీబ్యూరో, ఏప్రిల్19,(నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో నల్లాలకు అక్రమంగా మోటార్ల తో నీటిని తోడుతున్న వారిపై దాడులు కొనసాగుతున్నాయి. జలమండలి ఓఅండ్ ఎం డివిజన్ -6, బంజారా హిల్స్ సెక్షన్ పరిధిలోని నిమ్స్ విస్తరణ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న భవన ప్రాంగణంలో అనుమతి లేకుండా అక్రమ నల్లా కనెక్షన్ తీసుకున్నారు. శనివారం మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ భాగంగా జలమండలి విజిలెన్స్ అధికారులు సంబంధిత ప్రాజెక్టు ఇంచార్జి నాగేంద్ర బాబుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్లో యు/ఎస్ 326(ఎ), బియెన్ఎస్ 303(2) సెక్షన్ల కింద, పీడీపీపీ చట్టం ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా వివిధ ఓ అండ్ ఎం డివిజన్ పరిధిలో నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 32 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. 42 మందికి నీటిని వృథా చేసినందుకు జరిమానా విధించారు.

మృతదేహాలు స్వస్థలాలకు తరలింపు

శంషాబాద్ ఎయిర్‌పోర్టు కార్గో నుంచి స్వస్థలాలకు తరలిస్తున్న మృతదేహాలు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19 ఇటీవల దుబాయ్‌లో హత్యకు గురైన ఇద్దరి మృతదేహాలను శనివారం దుబాయ్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టులోకి కార్గోలోకి తీసుకువచ్చారు. అక్కడి నుంచి అంబులెన్స్‌లో నిర్మల్ జ్లి సోన్ మండల కేంద్రానికి చెందిన ప్రేమ్‌సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన శ్రీనివాస్‌ల మృతదేహాలను తరలిస్తామని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ బిఎం వినోద్, వైస్ చైర్మన్ భీంరెడిలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దుబాయ్‌లో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ వారిని ఇండియన్ కాన్సులేట్ అధికారులతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ఇద్దరి మృతదేహాలను తీసుకువచ్చినట్లు తెలిపారు.

భవనంపైకి ఎక్కి యువతి హల్‌చల్

ఏఐజీ ఆస్పత్రి భవనంపై ఉన్న యువతి శివలీల

బంజారాహిల్స్,ఏప్రిల్ 19: పని చేస్తున్న సంస్థలో ఓ ఉద్యోగి తన మీద తప్పుడు ప్రచారం చేస్తున్నాడంటూ మహిళ భవనం మీదకు ఎక్కి హల్‌చల్ చేసింది. వివరాల్లో వెళ్తే.. నాదర్‌గుల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న శివలీల (32) బంజారా హిల్స్ రోడ్ నంబర్ 1లో నిర్మాణంలో ఉన్న ఏఐజీ ఆసుపత్రి భవనంలో కొన్ని నెలలుగా హౌస్ కీపింగ్ సూపర్ వైజర్ గా పని చేస్తోంది. ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేస్తున్న రమేశ్.. శివలీల గురించి తప్పుడు ప్రచారం చేయడంతో పాటు గొడవ పడుతున్నాడు. ఈ విషయాన్ని తాను పనిచేస్తున్న సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. దీంతో మనస్తాపానికి గురయిన శివలీల శనివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఆస్పత్రి మీదకు ఎక్కి ఆత్మహత్య చేసుకుంటా అని బెదిరిస్తూ హంగామా చేసింది. దీంతో సమాచారం అందుకున్న బంజారా హిల్స్ పోలీసులు అక్కడికి చేరుకొని ఆమెను కిందకు దించే ప్రయత్నాలు చేయగా తన వద్దకు వస్తే తాను కిందికి దూకి చనిపోతానని ఆమె బెదిరించింది. లేనిపోని చాడీలు చెప్పి తనను గచ్చిబౌలికి బదిలీ చేయించిన రమేష్ మీద చర్యలు తీసుకోవాలని. ఇక్కడే ఉద్యోగం ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది.దీంతో బంజారాహిల్స్ ఇన్‌స్పక్టర్ రాఘవేంద్ర రంగంలోకి దిగి యాజమాన్యంతో చర్చించారు. రమేష్‌పై చర్యలు తీసుకునేందుకు యాజమాన్యం ముందుకు రావడంతో. దీంతో శివలీల కిందికి దిగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- పుస్తెల తాడు స్వాధీనం, నిందితుడికి రిమాండ్

సూర్య వెంకట స్వామి

పోచారం,ఏప్రిల్ 19 చోరీ జరిగిన 12 గంటల లోపు పోచారం పోలీసులు కేసును ఛేదించారు. చోరీ జరిగిన సోత్తును స్వాధీనం చేసుకుని నిందితుని రిమాండ్ చేశారు. పోచారం సీఐ రాజవర్మ వివరాల ప్రకారం.. ఈ నెల18న పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని హనుమాన్ నగర్‌లో ధర్నబోయిన పద్మ (59) అనే మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో హైదరబాద్ నగరంలోని కర్మన్‌ఘాట్ గాయత్రీ నగర్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ నక్క సూర్య వెంకటస్వామి (24) తన వ్యాగనార్ కారు ను ఇంటి ముందు పార్కు చేసి తాగేందుకు మంచినీళ్లు అడుగగా బాధిత మహిళ నీళ్లు ఇచ్చి ఇంట్లోకి వెళ్లే క్రమంలో ఆమె మెడలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం పుస్తెల తాడు లాగుకొని తన కారులో పరార్ అయ్యాడు. 19న ఉదయం 9:30 గంటలకు నిందితుని అరెస్టు చేశారు. నేరం జరిగిన 12 గంటల లోపు కేసును ఛేదించడం జరిగిందని సీఐ రాజు వర్మ తెలిపారు. నిందితుని నుంచి నాలుగున్నర తులాల బంగారం పుస్తెల తాడు ,వ్యాగనార్ కారు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కేసును త్వరిత గతిన ఛేదించేందుకు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిఎస్ఐ ఎం.శికృష్ణ, కానిస్టేబుళ్ళు జి.యాదయ్య, పి.శ్రీహరి, ఎం.గోపి, సంతోష్, శ్రీను, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించినట్లు సీఐ వివరించారు.

ఉద్యోగం ఇప్పిస్తామని రూ.1.49 లక్షలు స్వాహా

సిటీబ్యూరో, ఏప్రిల్ 19(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఢిల్లీలోని పంజాబీబాగ్‌కు చెందిన మనీష్ అనే నిందితుడిని అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల బాధితురాలు ఇండీడ్ జాబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ ఉద్యోగానికి అప్లై చేసింది. రజత్ అనే వ్యక్తి ఆమె మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేసి ఆరు కంపెనీల పేర్లు ప్రస్తావించి వారు సిబ్బందిని నియమిస్తున్నట్లు ఆమెకు తెలిపారు. ఇందుకోసం మొదట రూ.3 వేలు రిజిస్ట్రేషన్ కోసం కట్టాలని, ఆ తర్వాత రూ.10,999 లు చెల్లించాలని అడిగితే ఆమె చెల్లించలేదు. మోసగాళ్లు ఆమెను ఉద్యోగం వచ్చిన 24 గంటల్లో ఈ డబ్బులు రిఫండ్ అవుతాయని చెప్పి నమ్మించడంతో బాధితురాలు ఆ డబ్బులు చెల్లించింది. తర్వాత డిసెంబర్ 2024లో ఆమె ఒక ఉద్యోగానికి ఎంపికైనట్లు చెప్పడంతో పాటు వైద్యబీమా కోసం రూ.42,670, సెక్యూరిటీ ఫండ్ కింద రూ.35వేలు చెల్లించాలని చెప్పారు. ఆమె మొత్తం రూ.1.49 లక్షలు చెల్లించగా గేట్‌వే నిలిచిపోయిందని పదేపదే ఉద్యోగ ప్రక్రియను వాయిదావేశారు. ఆ తర్వాత ఫోన్ చేస్తే వారు స్పందించడం మానేయడంతో ఆమె సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బులు ఏ అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేశారో ఆ వ్యక్తి మనీష్‌గా గుర్తించి పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు.

నిమ్స్ ఆడిటోరియంలో అగ్నిప్రమాదం

ఖైరతాబాద్, ఏప్రిల్ 19 : నిమ్స్ ఆడిటోరియంలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో గండం తప్పింది. వివరాల్లోకి వెళితే.. నిమ్స్ ఎమర్జెన్సీ వార్డులోని ఐదో అంతస్తు ఆడిటోరియంలో శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వైర్లు అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు రావడంతో రోగులు, వారి సహాయకులు ఆందోళనకు గురయ్యారు. అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, ఫైరింజన్ వచ్చే లోపే సిబ్బంది ఫైర్ ఎస్టింగ్యూషర్లతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హాని కలుగలేదు. విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల స్వల్పంగా ప్రమాదం జరిగిందని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగలేదని నిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ తెలిపారు. ఆడిటోరియంకు ఆనుకొని ఉన్న వార్డులకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. రోగులకు ఇబ్బంది కలుగకుండా వెంటనే వెంటిలేటర్ సౌకర్యాలు ఉన్న ఇతర వార్డులకు తరలించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, నిమ్స్ ఆడిటోరియంకు ఆనుకొని ఉన్న ఆరోగ్యశ్రీ వార్డుకు సంబంధించిన గదిలో పటాకులు కనిపించడం కలకలం రేపింది. ఆ గదిలో పటాకులు ఎవరు పెట్టారో తెలియాల్సి ఉన్నది.

చంపుతాడనే భయంతోనే హత్య

- డబ్బుల కోసం స్నేహితుల మధ్య ఘర్షణ
- ప్రధాన నిందితుడు అరెస్ట్..
- కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జి డీసీపీ చింతమనేని శ్రీనివాస్

శంషాబాద్ రూరల్, ఏపిల్ 19 ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తులు మధ్య జరిగిన గొడవలో ఓ వ్యక్తి హత్యకు గురైన సంఘటన షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించింది. శంషాబాద్ ఇన్‌చార్జి డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. లింగారెడ్డి గూడ శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో ఈ నెల 12వ తేదీన ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది పడి ఉన్నట్లు బొద్ద అర్జున్ సమాచారం ఇవ్వడంతో షాద్‌నగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గురైన సదరు వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని సంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలం చిన్నదేవులపురం గ్రామానికి చెందిన కిలరి సాయి రాహుల్(23)గా గుర్తించారు. ఆదే గ్రామానికి చెందిన శంకమురి వెంకటేశ్ ఇద్దరు చిన్నప్పటి నుంచి స్నేహితులు.. అయితే సాయిరాహుల్ లెవెన్ విన్నర్స్ క్యాషినో అనే ఆన్‌లైన్ గేమ్ అలవాటు ఉంది. ఆ గేమ్‌ను అతడి స్నేహితుడు వెంకటేశ్‌కు చూపించి ఆడమని ప్రోత్సహించాడు. దీంతో వెంకటేశ్ సైతం ఆ ఆటకు బానిసగా మారి ఆడుతూ దాదాపు రూ.15 లక్షలు పోగోట్టుకున్నాడు. గత వారం రోజుల క్రితం వెంకటేశ్ దగ్గర మూడు లక్షల రూపాయలు ఉన్నాయి. మరోసారి ఆన్‌లైన్ గేమ్ ఆడితే తాను గెలిచే విధంగా చేస్తాను డబ్బులు వస్తాయని ప్రోత్సహించాడు. దీంతో ఆన్‌లైన్‌గేమ్ ఆడగా ఉన్న మూడు లక్షలు గేమ్‌లో పోయాయి. దీంతో ఇద్దరు మధ్య డబ్బుల విషయమై గోడవ జరిగింది. దీంతో సాయి రాహుల్‌ను తనకు డబ్బులు ఇవ్వాలని వెంకటేశ్ పలుమార్లు అడిగాడు. తాను ఇవ్వనని ఎంచేస్తావో చేసుకో ఎక్కువ మాట్లాడితే అంతుచూస్తా... చంపేస్తా నంటూ బెదిరించాడు సాయిరాహుల్ అన్నం తపని చేస్తాడని గ్రహించి అతడినే చంపాలని నిర్ణయించి హైదరాబాద్ శివారులోని సూరారంలో ఉన్న నంద్యాలకు చెందిన తన స్నేహితుడికి, కుత్బుల్లాపూర్‌లో ఉన్న మరో వ్యక్తి సకారంతో సాయి రాహుల్ ను చంపేస్తే మీకు డబ్బులు ఇస్తానని ఆశ చూపాడు. దీంతో ఇద్దరు కలిసి కారును అద్దెకు తీసుకొని ఈ నెల 12 తేదీన రాత్రి 10.30 గంటలకు షాద్‌నగర్ సమీపంలోని లింగారెడ్డిగూడ సమీపంలోని నిర్మానుష ప్రదేశంలో వెంకటేశ్‌తో పాటు మరో ఐదుగురు కలిసి సాయిరాహుల్‌ను హత్య చేసి పారిపోయారు. ప్రధాన నిందితుడు వెంకటేశ్‌తో పాటు కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మరో ఐదుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు వివరించారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన షాద్‌నగర్ పోలీసులకు ఉన్నతాధికారుల చేత రివార్డులు అందిస్తామని తెలిపారు. సమావేశంలో శంషాబాద్ అడిషినల్ డీసీపీ రామ్‌కుమార్,షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మెడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, బీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-336465

LOANS

★Mortgage, Housing & Business Loans from 10L Banks & Also Pvt. Finance, Cibil Problem files also. No Advances. Ph: 9848547871. NT-336474

★Mortgage, Housing, Personal Loans and Business Loans from 10 Lakhs to 30 Cr. in All National Banks and Private Banks and NBFC's. No. Advances. Cell: 9394671800. NT-329232

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

PLOT FOR SALE

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-330671

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-336413

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే "Fourth City Future City"కి దగ్గర కడ్తాల్ టౌన్‌లో DTCP అప్రూవ్డ్‌తో 167 & 183 గ॥ ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం, స్పాట్ రిజి॥, సైట్ విజిట్ కోసం సంప్ర: 8179721155. NT-330878

★Plot for Sale at Chattanpally Village, Farooq Nagar Mandal, RR District, Location: Old NH 44, Behind King Palace Function Hall. Contact: Abul Hasan, Plot # 7, Survey 757, Beside Masjid Ataullah. Contact within 15 days: 9885268067. NT-341810

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899. NT-336402

LAND FOR SALE

★Yeldurthy, 35 Acs. Kuknoorpally Rd., Medak Dist., 72L/Ac., 2 Bores active. M: 8639764813. NT-330853

FARM LAND

★Farmland, Medchal 4.5 Acs., Konaipally Vill., 3 Km from Dabilpur NH 44, Bore, Fence, Gated, 1.5 Cr./Ac. M: 8639764813. NT-336401

TO-LET COMMERCIAL

★Lease / Rent Commercial Industrial Space Godam 7000 Sft. at Dundigal Annaram Highway, ORR. Ph: 9848019861, 9703627396. NT-330871

BRS T-SHIRTS

★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350. NT-325302-All

FLAT FOR SALE

★New 3BHK Flat 1350 Sft., W/F, 1st Flr., Cupboards @ 70L, Saket, Kapra, ECIL, Hyd. 7569594244. NT-336469

HOUSE FOR SALE

★మేడిపల్లి, క్రాంతి కాలనీ, ఉప్పల్, Hyd., G+2 North Face, 153 sq.yds. INDP హౌస్ అమ్మబడును. పార్కింగ్ కలదు. సంప్ర: 9989932424 / 7093121381. NT-329237

HOUSE FOR SALE

★Kapra, AS Rao Nagar, 6BHK W/F G+2 New Indp. House, Lift, Car Parking, Gated Community. 8121167009, 7207450169. NT-336476

HOME CARE SERVICE

★ఈశ్వర్ హోమ్ కేర్ సర్వీసెస్: 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి M/F వర్కర్స్‌ని మీ ఇంటికి పంపగలము. Ph: 8121024199, 9704723300. NT-330874

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియ